## పైరవీకారుల బాధలు తప్పినయ్



ఖానాపురం: తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకురావడంతో పైరవీకారులు లేకుండా రైతులు నేరుగా భూములను పట్టా చేసుకుంటున్నారు. గతంలో భూముల పట్టా చేసుకోవాలంటే ఎన్నో తిప్పలు ఉండేవి. కానీ ఇప్పుడు నేరుగా పట్టాలు అవుతున్నాయి. ఇది తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పు. రైతులకు సులభంగా భూములు పట్టాలు కావడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టంలేదు. కాబట్టే ధరణిని రద్దు చేస్తామంటున్నరు. ధరణి రద్దయితే మళ్లీ లంచాల బాధ మొదలవుతుంది. రైతుల భూములు కబ్జా అవుతాయి. కాంగ్రెస్‌ది అనాలోచిత చర్య. రైతులందరూ సంతోషంగా ఉన్నరు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.

***- ఉప్పు రాజు, రైతు, ఖానాపురం***

## మూడు గంటల కరెంటుతో ఒక్క మడీ తడవదు



నర్సంపేట రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల కరెంటుతో పంటలకు ఎటువంటి రందీ లేదు. రెండు పంటలకు సరిపడా నీరు అందుతున్నది. మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా తడవదు. రైతులందరూ ఒకేసారి 10హెచ్‌పీ మోటర్లను ఉపయోగిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతయి. కాంగ్రెసోళ్లు రైతన్నలను తప్పుదారి పట్టిస్తున్నారు. మూడు గంటల కరెంటే చాలని మాట్లాడుడు సరికాదు. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెబుతరు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్న 24గంటల విద్యుత్‌తోనే రైతాంగం సంతోషంగా ఉన్నరు. ప్రస్తుతం వ్యవసాయం అన్ని రకాల పంటలు కళకళలాడుతున్నాయి.

***- దాసరి బుచ్చిరెడ్డి, రైతు, దాసరిపల్లి, నర్సంపేట మండలం***





నర్సంపేట: కమలాపురంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నర్సంపేట: దుగ్గొండిలో..



నల్లబెల్లి: కొండైల్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



నర్సంపేట: 15వ వార్డులో మహిళలతో ప్రచారం



నర్సంపేట రూరల్ : కమ్మపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



చెన్నారావుపేట: ప్రచారం చేస్తున్న కంది కృష్ణారెడ్డి



నెక్కొండ: ఇంటింటా ప్రచారంలో సొసైటీ చైర్మన్ రాము



నర్సంపేట రూరల్: రామవరంలో..



నర్సంపేట: చాపలబండలో ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

# కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

### *'పెద్ది' తరఫున ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు*



నర్సంపేట: పట్టణంలో మూడో వార్డులో మహిళల ప్రచారం

నర్సంపేట, నవంబర్ 24: బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్ ప్రచారంలో మాట్లాడారు. స్కాములు చేసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్ది చేసిన అభివృద్ధిని మరవొద్దని కోరారు. కౌన్సిలర్లు జుర్రు రాజు, దార్ల రమాదేవి, గోల్యానాయక్ పాల్గొన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం దుగ్గొండి మండలంలో ప్రచారం కొనసాగింది. దివ్యాంగులు ఎమ్మెల్యే పెద్దిని గెలిపించాలని కోరారు.

### నర్సంపేట మండలంలో..

నర్సంపేట రూరల్: మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శుక్రవారం ముత్తోజిపేటలో సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాయిశెట్టి బుచ్చయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి తాళ్లపెల్లి రాంప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్ పాషా, చెట్టె రమేశ్, కమ్మపల్లిలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్లుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కోమాండ్ల గోపాల్‌రెడ్డి, పెండ్యాల భిక్షపతి, చిలువేరు శ్రీనివాస్, పెండ్యాల మునేందర్, రాజిరెడ్డి, ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, వినయ్, ఆకులతండాలో మాజీ సర్పంచ్ కిషన్, దారావత్ విజయ్‌కుమార్, పాశికంటి శంకర్‌లింగం, కూకట్ల రవి, బోయిని సమ్మాలు, కుమారస్వామి, ఇప్పల్‌తండాలో సర్పంచ్ బానోత్ సుజాతా శంకర్‌నాయక్, ఈర్య, రవి, రాజు, రమేశ్, రామవరంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవి, ఉప సర్పంచ్ జినుకల విమలా శంకర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు జినుకల విజేందర్, మాజీ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, కిషన్ ఇంటింటా ప్రచారం చేశారు.

### చెన్నారావుపేట, ముగ్దుంపురం, ఈర్యతండాలో..

చెన్నారావుపేట: బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం మండల కేంద్రంతోపాటు పాత ముగ్దుంపురం, ఈర్య తండాలో ఇంటింటా ప్రచారం చేశారు. మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మండల యూత్ కన్వీనర్ కృష్ణచైతన్య, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హంస విజయరామరాజు, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు సాంబయ్య, శిల్పా జగదీశ్, గట్ల రాంబాబు, రాసమల్ల సతీశ్, నరేందర్, కుమారస్వామి, సన్ని పాల్గొన్నారు.

### నెక్కొండలో..

నెక్కొండ: పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి మారం రాము ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఈదునూరి రమేశ్, కారింగుల సురేశ్, పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతితోపాటు బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

### కొండైల్‌పల్లిలో..

నల్లబెల్లి: మండలంలోని కొండైల్‌పల్లిలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం చేశారు. ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బట్టు సాంబయ్య మాట్లాడారు. సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి, పరికి కోర్నేల్, పరికి నవీన్, అడ్డ రాజు, బొట్ల శ్రీనివాస్, బొమ్మకంటి అనిల్, పోలెపాక అరుణ్, పీఏసీఎస్ డైరెక్టర్ కొనకటి వీరమల్లు, ఊరటి నరేశ్, సాంబక్క, వజ్రమ్మ, సాంబయ్య, సాంబరెడ్డి, కుమారస్వామి, వీరస్వామి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్ : ముత్తోజిపేటలో..



నర్సంపేట రూరల్ : ఆకులతండాలో..



నర్సంపేట రూరల్ : ఇప్పల్‌తండాలో..

## భర్తకు యావజ్జీవ జైలు

వరంగల్ లీగల్, నవంబర్ 24: అదనపు కట్నం తేవడం లేదనే కోపంతో ఒంటిపై కిరోసిన్ పోసి భార్యను హత్య చేసిన భర్తకు యావజ్జీవ జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోకా రాధాదేవి తీర్పునిచ్చారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ధర్మారావుపల్లికి చెందిన అందే స్వామి, ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన అందే లతకు 2010లో వివాహమైంది. ఇద్దరు సంతానం కలిగారు. కట్నంతో ట్రావెల్స్ నడిపిన స్వామి భార్యను అధిక కట్నం కోసం వేధించేవాడు. పంచాయితీలు, కోర్టు నోటీసులతో కోపం పెంచుకున్న స్వామి 2015 సెప్టెంబర్ 9న ఆమెను కొట్టి ఇంట్లోని కిరోసిన్ పోసి నిప్పంటించాడు. బాధతో నీళ్ల సంపులో పడిన ఆమెను దవాఖానలో చేర్పించగా అదే నెల 14వ తేదీన చనిపోయింది. తండ్రి ఫిర్యాదుతో నల్లబెల్లి పోలీసులు నిందితుడిపై వరకట్న హత్య కేసు నమోదు చేశారు. డీఎస్పీ కేసును దర్యాప్తు చేయగా పీపీ మొకీల సత్యనారాయణ గౌడ్, భద్రాద్రి ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు. కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ మహేశ్ సాక్షులను ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కోకా రాధాదేవి నిందితుడు అందే స్వామికి యావజ్జీవ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి

నర్సంపేట రూరల్, నవంబర్ 24: మండలంలోని భాంజీపేట జీపీ పరిధి నర్సునాయక్‌తండాకు చెందిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన వాంకుడోత్ అనిల్(22), శ్రావణి వివాహం ఆరు నెలల కింద జరిగింది. ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటున్న అనిల్ మద్యానికి బానిసయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు మందలించారు. మనస్తాపానికి గురై ఈనెల 22న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డిమందు తాగాడు. కుటుంబ సభ్యులు నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేశారు. రెండు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి

ఖానాపురం: బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. శుక్రవారం బుధరావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు షేక్ వసీం, షేక్ మౌలానా బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, షేక్ యాకుబ్‌పాషా, షేక్‌దావూద్, మేకల జానీ పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఎండీ అజహర్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని అందుకున్నాడు.



అజహర్‌కు నియామక పత్రం అందజేస్తున్న వెంకటనర్సయ్య